క్లుప్తంగా

లక్ష్మీనరసింహస్వామికి ప్రత్యేక పూజలు


ప్రత్యేక అలంకరణలో లక్ష్మీనరసింహస్వామి

గోపవరం : మండలంలోని వల్లెరవారిపల్లెలో కొలువైన శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో మొదటి శనివారం దసరా నవరాత్రుల సందర్భంగా వేకువజాము నుంచి స్వామి వారికి ప్రత్యేక అభిషేకం, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తుల దర్శనార్థం స్వామివారు ప్రత్యేక అలంకరణలో దర్శనమిచ్చారు.

ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా రమణాచారి

పోరుమామిళ్ల : పోరుమామిళ్లకు చెందిన రమణాచారి బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గసభ్యులుగా ఎన్నికయ్యారు. గురువారం విజయవాడలో జరిగిన ఓబీసీ మోర్చా రాష్ట్ర స్థాయి సమావేశం నూతన కమిటీలో రమణాచారిని కార్యవర్గసభ్యులుగా ఎన్నుకున్నారు. రమణాచారి 14 సంవత్సరాలుగా మండల, జిల్లా నాయకుడిగా బాధ్యతలు నిర్వర్తించి పార్టీలో గుర్తింపు తెచ్చుకున్నారు. ఆయన సేవలు గుర్తించిన పార్టీ అధినాయకులు రాష్ట్ర కార్యవర్గంలో చోటు కలించారు.

ఆర్బీకేల్లో సమృద్ధిగా ఎరువులు

అట్లూరు : రైతు భరోసా కేంద్రాలలో రైతులకు కావలసి ఎరువులు సమృద్ధిగా ఉన్నాయని బద్వేలు డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు ఎం.నాగరాజు పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని పలు రైతు భరోసా కేంద్రాలను ఆయన తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించడంతో పాటు ఎరువుల నిలవలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రస్తుత సీజన్‌కు అవసరమైన మేర ఎరువులు అందుబాటులో ఉన్నాయన్నారు. రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆయన వెంట హార్టికల్చర్ అసిస్టెంటు రామమోహన్‌రెడ్డి, అగ్రికల్ అసిస్టెంట్లు సందీప్, అరుణా తదితరులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన అవసరం


కార్యక్రమంలో జడ్జి శ్రీరామ్‌శ్రీనివాస్

అట్లూరు : ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన తప్పక కలిగి ఉండాలని సిద్దవటం జూనియర్ సివిల్ జడ్జి శ్రీరామ్‌శ్రీనివాస్ పేర్కొన్నారు. మండల పరిదిలోని ఆకుతోటపల్లి గ్రామంలో శనివారం మండల లీగల్ సర్వీస్ కమిటీ ఆధ్వర్యంలో చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జడ్జి మాట్లాడుతూ మండల పరిధిలోని ఆకుతోటపల్లి ఎంతో ప్రశాంతమైనదన్నారు. ఇలాంటి గ్రామాలను ఆదర్శంగా తీసుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో బద్వేలు రూరల్ సీఐ సుదర్శన్‌ప్రసాద్, తహసీల్దారు వెంకటరమణమ్మ, ఎంపీడీఓ సుజాతమ్మ, ఎస్ఐ కె.సి. రాజు పాల్గొన్నారు.

ఇన్‌చార్జి ఎంపీడీఓగా హసీనా



గోపవరం : మండల ఇన్‌చార్జి ఎంపీడీఓగా హసీనా శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఎంపీడీఓగా పనిచేస్తున్న చంద్రమౌళీశ్వర్ సస్పెన్షన్‌కు గురైన విషయం తెలిసిందే. ఈ మేరకు ఆయన స్థానంలో ప్రస్తుతం మండలంలో ఈఓపీఆర్డీగా పనిచేస్తునన హసీనాను ఇన్‌చార్జి ఎంపీడీఓగా నియమిస్తూ జిల్లా పరిషత్ సీఈఓ మండల అభివృద్ధి కార్యాలయానికి ఉత్తర్వులు పంపించారు. ఈ మేరకు ఆమె ఇన్‌చార్జి ఎంపీడీఓగా బాధ్యతలు స్వీకరించారు.

ఆగిన పనులతో ఇక్కట్లు

పోరుమామిళ్ల : పోరుమామిళ్ల పట్టణంలో ఏడాదికి క్రితం చేపట్టిన రోడ్డు డివైడర్ పనులు ఎక్కడి కక్కడ అసంపూర్ణంగా ఆగిపోవడంతో వాహనదారులు, ప్రయాణికులు ఇక్కట్లు పడుతున్నారని సీపీఐ నాయకులు పేర్కొన్నారు. శనివారం వారు రోడ్డు పరిస్థితి పరిశీలించారు.

ఘనంగా నవగ్రహ హోమం


హోమం నిర్వహిస్తున్న వేదపండితులు

ప్రొద్దుటూరు కల్చరల్ : స్థానిక పాతమార్కెట్‌లోని శ్రీ లలితాదేవి, రతనాల వేంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం దసరా వేడుకల్లో భాగంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వేకువజామున రతనాల వేంకటేశ్వరస్వామి, స్వామి వారి చెల్లెలు లలితా దేవికి విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించారు. అలాగే శ్రీదేవి భూదేవి సమేత రతనాల వేంకటేశ్వరస్వామికి విశేష పూజలు జరిగాయి. స్వామి, అమ్మవార్ల మూలవిరాట్‌లను ముత్యాల కవచంతో అలంకరించారు. లోకకల్యాణార్థం గణపతి, నవగ్రహ, శాంతి హోమాలను నిర్వహించి పూర్ణాహుతి సమర్పించారు.

శ్రీకరి.. శుభకరి

'శ్రీకరి.. శుభకరి.. లోకరక్షాకరి' అంటూ జగన్మాతను భక్తులు శరణువేడారు. శరన్నవరాత్రుల ఉత్సవాలు అంగరంగ వైభవంగా సాగుతున్నాయి. దేవీ ఆలయాలు కళ్లు మిరుమిట్లు గొలిపే విద్యుత్ కాంతులతో శోభాయమానంగా వెలుగొందుతున్నాయి. వివిధ బంగారు ఆభరణాలు, సువాసనలు వెదజల్లే పలు రకాల పుష్పాలతో అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించారు. ఏడో రోజైన శనివారం అమ్మవారు ఒక్కో ప్రాంతంలో ఒక్కో రూపంలో దర్శనమిచ్చారు. ప్రొద్దుటూరు క్లస్టర్ పరిధిలోని ప్రొద్దుటూరు, బద్వేలు, మైదుకూరు నియోజకవర్గాల్లో ఆలయాలు భక్తులతో కళకళలాడుతున్నాయి.

– సాక్షి, నెట్‌వర్క్


బద్వేలు అర్బన్ : పార్వతీదేవి అలంకారంలో..


మైదుకూరు అమ్మవారిశాలలో శ్రీభువనేశ్వరిదేవిగా


ప్రొద్దుటూరు కల్చరల్ : శివాలయంలో గజలక్ష్మీదేవి



ప్రొద్దుటూరు కల్చరల్ : చెన్నకేశవ ఆలయంలో ధనలక్ష్మీదేవి


ప్రొద్దుటూరు కల్చరల్ : గౌరమ్మకట్టలో ధనలక్ష్మీదేవి


బద్వేలు అర్బన్ : అష్టలక్ష్మీదేవి అలంకారంలో..


బద్వేలు అర్బన్ : విజయలక్ష్మీదేవి అలంకారంలో..


పోరుమామిళ్ల : శ్రీ అనంత పద్మనాభ స్వామిగా..


పోరుమామిళ్ల : అమ్మవారిశాలలో గజలక్ష్మీ దేవి


బి.మఠం : అమ్మవారిశాలలో శ్రీ ధనలక్ష్మీదేవి అలంకారం



ప్రొద్దుటూరు కల్చరల్ : రాజరాజేశ్వరిదేవి ఆలయంలో శ్రీగాయత్రి దేవి


కలసపాడు: ధనలక్ష్మీదేవి అలంకారంలో అమ్మవారు


పోరుమామిళ్ల: ధనలక్ష్మీదేవిగా కోట పోలేరమ్మ


బి.మఠం : శ్రీఈశ్వరీదేవిమఠంలో సరస్వతీదేవిగా అమ్మవారు


ప్రొద్దుటూరు కల్చరల్ : రతనాల వేంకటేశ్వరస్వామి ఆలయంలో..


బి.మఠం : శ్రీవీరబ్రహ్మేంద్రస్వామి క్షేత్రంలో కలశోత్సవం

బస్సు యాత్రపై నేడు సమావేశం


మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి

ప్రొద్దుటూరు : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 28న జరగనున్న బస్సు యాత్రకు సంబంధించి ఆదివారం ఉదయం 10 గంటలకు స్థానిక శేగిరెడ్డి కాటిరెడ్డి కల్యాణ మండపంలో కార్యకర్తల సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి తెలిపారు. ఆయన శనివారం సాయంత్రం మాట్లాడుతూ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అధ్యక్షతన ఈ విషయంపై శనివారం కడపలో సమావేశం జరిగిందన్నారు. వైఎస్సార్ జిల్లాకు సంబంధించి తొలి విడతగా ప్రొద్దుటూరులో బస్సు యాత్ర జరగనుందన్నారు. ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేసేందుకు నియోజకవర్గ పరిధిలోని మున్సిపల్ చైర్‌పర్సన్, వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు, గ్రామ పంచాయతీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వార్డు మెంబర్లు, ఎంపీపీ, జెడ్పీటీసీలతోపాటు ఇతర ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, ముఖ్య కార్యకర్తలు హాజరు కావాలని ఆయన కోరారు.

పేదల సంక్షేమమే ధ్యేయం

పోరుమామిళ్ల : పేదల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పని చేస్తున్నారని ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి పేర్కొన్నారు. శనివారం పోరుమామిళ్ల సచివాలయం-3 వద్ద ఏర్పాటుచేసిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలో పాల్గొని రోగులతో, వైద్యులతో మాట్లాడారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష పథకం రాష్ట్రాన్ని సంపూర్ణ ఆరోగ్యాంధ్రప్రదేశ్ చేస్తుందన్నారు. కార్యక్రమంలో వైస్‌ఎంపీపీ సియం బాష, మార్కెట్ కమిటీ మాజీ వైస్‌చైర్మెన్ కె. రమణారెడ్డి, ఎంపీటీసీ ఇస్సాక్, మాజీ ఉపసర్పంచ్ రాళ్లపల్లె నరసింహులు, స్పెషల్ ఆఫీసర్ చంద్రశేఖర్, ఎంపీడీఓ వరప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

మొక్కల పెంపకానికి విరాళం


డీఎఫ్ఓకు చెక్కు అందజేస్తున్న డాక్టర్ శ్రీనాథ్‌రెడ్డి

ప్రొద్దుటూరు క్రైం : స్థానిక ఎర్రగుంట్ల రోడ్డులోని రాజీవ్‌గాంధీ నేషనల్ పార్క్ (ఎకోపార్కు)లో మొక్కలను పెంచడం కోసం ప్రముఖ కార్డియాలజిస్టు డాక్టర్ పాతకోట శ్రీనాథ్‌రెడ్డి రూ.80 వేల చెక్కును డీఎఫ్ఓ సందీప్‌రెడ్డికి అందజేశారు. ఎకోపార్కులో శనివారం ఉదయం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఈ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీనాథ్‌రెడ్డి మాట్లాడుతూ పచ్చదనం ఉన్న ఎకోపార్కు ఉండటం ప్రొద్దుటూరు ప్రజల అదృష్టమని చెప్పారు. ఈ పార్కు తనకు ఎంతో ఆరోగ్యాన్ని ఇచ్చిందన్నారు. గతంలో చెప్పిన మేరకు ఈ మొత్తం అందిస్తున్నట్లు తెలిపారు. 500 మొక్కలు పెరిగి వృక్షాలుగా మారితే 10–15 ఏళ్ల తర్వాత వాటి ఆక్సిజన్‌ను పీల్చుకోవాలన్నదే తన కోరిక అని డాక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ డీఎఫ్ఓ దివాకర్, ఎఫ్ఆర్ఓ హేమాంజలి, న్యాయవాది దాదాపీర్, వాకర్స్ పాల్గొన్నారు.

మైనార్టీలకు అండగా నిలుస్తాం


మైనార్టీ సెల్ జిల్లా కార్యదర్శి, పట్టణ అధ్యక్షులను అభినందిస్తున్న ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి

బద్వేలు అర్బన్ : మైనార్టీలకు అన్ని వేళలా అండగా నిలిచి వారి ఉన్నతికి కృషి చేస్తామని ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి పేర్కొన్నారు. వైఎస్సార్‌సీపీ మైనార్టీ సెల్ జిల్లా కార్యదర్శిగా షేక్ మహబూబ్‌బాష (బాబ్జీ), పట్టణ అధ్యక్షులుగా షేక్ షఫి నియమితులైన సందర్భంగా శనివారం స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్సీ మాట్లాడుతూ నాడు దివంగత మహానేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి మైనార్టీలకు ప్రత్యేక రిజర్వేషన్ కల్పించారన్నారు. అదే స్ఫూర్తితో ముఖ్యమంత్రి వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి మైనార్టీల సంక్షేమానికి పెద్దపీట వేయడంతో పాటు వారిని రాజకీయంగా ముందుకు తీసుకెళుతున్నార న్నారు. అనంతరం నూతనంగా నియమితులైన వారిని సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్‌రెడ్డి, టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ అల్లాబకాష్, కౌన్సిలర్ కరిముల్లా, మౌలాలి, వైఎస్సార్‌సీపీ మైనార్టీ నాయకులు మాబ్బాష, హైదర్, గౌస్‌బాష, ఖాజా, మన్సూర్, నాయబ్, జాఫర్‌సాదిక్, గౌస్‌పీర్, షరీఫ్, నాయబ్ తదితరులు పాల్గొన్నారు.

చేసిన మంచిని ప్రజల్లోకి తీసుకెళ్లండి

బద్వేలు అర్బన్ : గడిచిన నాలుగున్నర ఏళ్ల కాలంలో ముఖ్యమంత్రి వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాల ద్వారా చేసిన మేలును ప్రజల్లోకి తీసుకెళ్లి వచ్చే ఎన్నికల్లో మరోసారి వైఎస్సార్‌సీపీ గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులు కలిసికట్టుగా పనిచేయాలని ఎమ్మెల్సీ డీసీగోవిందరెడ్డి పేర్కొన్నారు. స్థానిక నెల్లూరు రోడ్డులోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో శనివారం ఎందుకు ఆంధ్రాకు జగనే కావాలి కార్యక్రమంపై మున్సిపాలిటీ పరిధిలోని గాండ్లవీధి, కోటవీధి, అగ్రహారం, శీలంవారిపల్లె, అబ్బరాతివీధి, దూదేకులవీధి, అశోక్‌నగర్ సచివాలయాలకు చెందిన నాయకులు, గృహసారధులు, బూత్‌కన్వీనర్లతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పేదలందరికి సంక్షేమ పథకాలు సక్రమంగా అందాలన్నా మరోసారి వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా గెలవాలని, ఇందుకోసం పార్టీ కార్యకర్తలు, గృహసారధులు, నాయకులు అకుంటిత దీక్షతో పనిచేయాలని సూచించారు.

విద్యార్థులు సృజనాత్మకత పెంచుకోవాలి



నృత్యం చేస్తున్న విద్యార్థినులు

ప్రొద్దుటూరు కల్చరల్ : విద్యార్థులు సాంకేతిక విద్య ద్వారా సృజనాత్మకతను పెంచుకోవాలని యోగివేమన యూనివర్సిటీ ఇంజినీరింగ్ ఫ్యాకల్టీ డాక్టర్ కె.రమణయ్య సూచించారు. స్థానిక గౌతమి మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో శనివారం ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రకాష్‌రావు మాట్లాడుతూ పాలిటెక్నిక్ విద్యార్థులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పుష్కలంగా ఉన్నాయన్నారు. 2022–23 విద్యాసంవత్సరంలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు బహుమతులు అందజేశారు. విద్యార్థినులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో కరస్పాండెంట్ బాబమ్మ, డైరెక్టర్‌లు నాగూర్, రవీంద్రారెడ్డి, కో డైరెక్టర్ శైలూష, అకడమిక్ డీన్ అండ్ ప్రిన్సిపాల్ ఉమాకాంతం, అధ్యాపకులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్షతో అందరికీ వైద్య సేవలు

దువ్వూరు : జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా ప్రతి ఇంటికి వైద్య సేవలు అందుతున్నాయని తహసీల్దార్ రమకుమారి, ఎంపీడీఓ జగదీశ్వరరెడ్డి తెలిపారు. శనివారం మండలంలోని చిన్నసింగనపల్లె సచివాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో 504 మందికి షుగర్, బీపీ, మలేరియా తదితర రోగాలకు వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందించినట్లు దువ్వూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సురేష్ బాబు తెలిపారు. డాక్టర్లు శ్రీధర్‌రెడ్డి, దీప్తి, రోషిణి, వైఎస్సార్‌సీపీ నాయకులు ఇరగంరెడ్డి పద్మనాభరెడ్డి, సర్పంచ్ మల్లికార్జున, ఎస్.వెంకటసుబ్బారెడ్డి, వైద్య సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాలి

బద్వేలు అర్బన్ : దేశ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకునేందుకు ప్రతిఒక్కరు ముందుకు రావాలని రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ విభాగ్ ప్రచారక్ లక్ష్మణ్‌జీ పేర్కొన్నారు. స్థానిక ఎస్‌బీవీఆర్ డిగ్రీ కళాశాల ఆవరణలో ఈ నెల 16 నుండి జరుగుతున్న ఆర్‌ఎస్ఎస్ వ్యక్తిత్వ వికాస శిక్షణా తరగతుల్లో భాగంగా శనివారం పట్టణంలో పథసంచలన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా స్థానిక కళాశాల నుండి మైదుకూరు రోడ్డులో ఆర్‌ఎస్ఎస్ కార్యకర్తలు మార్చ్ నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్‌ఎస్ఎస్ జిల్లా విభాగ్ శేషు, బద్వేలు సంఘ్ చాలక్ రామకోటిరాజు, ఖండకార్యవాహ అక్కిరాజ శేఖర్‌రెడ్డి, నగర కార్యవాహ సాకేతశ్వరయ్య, జిల్లా జాగరణ ప్రముఖ్ ఉల్లిబాలరంగయ్య పాల్గొన్నారు.